بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ      نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ      وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 01.12.2023 (Telugu)**

# రణ రంగంలో జగత్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లం ఆదర్శం

# పాలస్తీనా అమాయకుల కొరకు మరల దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 01.12. 2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ۔ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ ○ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ○ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధాల గురించి కొన్ని విషయాలు ప్రస్తావింతును. వారి వ్యక్తిత్వ కోణములు, వారి జీవిత చరిత్ర ఇటువంటి పరిస్థితులలో ఎలా ఆదర్శంగా ఉండేదో మనకిట్లు తెలుస్తుంది. బద్ర్ యుద్ధం గురించి ప్రస్తావించినప్పుడు వారు స.అ.స. ఖైదీలకు ఏ విధంగా సౌకర్యాలు కల్పించిరో మనం చూశాము. అనుచరులు తమ కంటే మెరుగైన ఆహారం మాకందించే వారని ఖైదీలు స్వయంగా తెలిపారు. అంతేగాక వారు స.అ.స. చాలా సులభమైన షరతులతో ఆయా ఖైదీలను విడుదల చేశారు. చదవడం, వ్రాయడం వచ్చిన ఖైదీలు ముస్లింలకు చదవడం, వ్రాయడం నేర్పించడం మాత్రమే కొందరి నష్ట పరిహారంగా నిర్ణయించబడెను.

అల్లాహ్ తఆలా ధర్మంను అంతమొందించు వారితో యుద్ధం చేశారు తప్ప ఎవరితోనైనా వారికి వ్యక్తిగత శత్రుత్వం లేనందునే ఇలా వ్యవహరించిరి. కొందరు ముస్లింలతో యుద్ధం చేయాలని ఆశించకున్నను తప్పనిసరి పిరిస్థితులలో శత్రువుల పక్షాన పాల్గొనిరి. అటువంటి వారికి వారు స.అ.స. అనేక సౌకర్యాలను అందించిరి. వారిలోని కొందరు ఇస్లాం కూడ స్వీకరించిరి. వారు యుద్ధ నియమ, నిబంధనాలను నిర్ణయించిన తర్వాత ఆయా ఒప్పందాలను పాటించిరి కూడ, ఆయా నయమాలను సైతం పకడ్బందీగా అచలు చేశారు. నేటి తరం వలె కాదు. అనేక నియమ, నిబంధనాలను నిర్ణయించారు కాని దేనిని ఆచరించరు. రెండు నాల్కల ధోరణిని అవలంభిస్తారు.

వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మొత్తం పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాల ఆచరణ విశ్లేషణగా ఉండెను. అందులో న్యాయం, నీతి, శాంతి స్థాపనకు ప్రాథమిక సూత్రాలు ప్రస్తావించబడెను. అల్లాహ్ తఆలా ఒక చోట ఇట్లు తెలిపెను.

يٰٓاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا كُوۡنُوۡا قَوّٰمِيۡنَ لِلّٰهِ شُهَدَآءَ بِالۡقِسۡطِ‌ۚ وَلَا يَجۡرِمَنَّكُمۡ شَنَاٰنُ قَوۡمٍ عَلٰٓى اَلَّا تَعۡدِلُوۡا‌ ؕ اِعۡدِلُوۡا هُوَ اَقۡرَبُ لِلتَّقۡوٰى‌ ۚ وَاتَّقُوا اللّٰهَ‌ ؕ اِنَّ اللّٰهَ خَبِيۡرٌۢ بِمَا تَعۡمَلُوۡنَ ○

అనగా శత్రుభావము వలన ఆ జాతికి మీరు అన్యాయము చేయుకుందురు గాక! ఎల్లప్పుడును న్యాయ బద్ధంగా నుండుము. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్ ధర్మమును పాటింపుము. నిశ్చయంగా మీరు చేయునదంతయు అల్లాహ్‌కు విధితమే.

నేడు ఉహద్ యుద్ధం గురించి ప్రస్తావింతును. శత్రువు ఈ యుద్ధంను కూడ తన శత్రుత్వ అగ్నిని చల్లార్చుకొనుటకు ప్రారంభించెనని, అనివార్య పరిస్థితులలోనే యుద్ధం కొరకు ముస్లింలు కూడ బయలు దేరారని సంఘటనల ద్వారా నిరూపితమైనది. బద్ర్ యుద్ధం సంభవించిన ఒక సంవత్సరం తర్వాత హిజ్రీ మూడవ సం॥లో షవ్వాల్ నెలలో శనివారం రోజున ఈ యుద్ధం సంభవించినది.

ఉహద్ యుద్ధం మూడవ హిజ్రి సం॥ షవ్వాల్ నెలలో సంభవించిందని చరిత్రకారులు, రచయితలు ఏకాభిప్రాయంగా పేర్కొన్నారు. కాని ఒక కథనంలో హిజ్రి 4వ సంవత్సరం అని కూడ వ్రాసి ఉన్నది. ఇలాగే అధికంగా షవ్వాల్ ఏడవ తేదీ లేదా 15వ తేదీ అని కూడ చెప్పుకుంటారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి శుక్రవారం రోజున అస్ర్ నమాజ్ తర్వాత బయలు దేరి శనివారం సూర్యోదయం కంటే ముందే ఉహద్ మైదానానికి చేరుకున్నారు. సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకంలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఉహద్ యుద్ధం తేదీ హిజ్రి మూడవ సంవత్సరం షవ్వాల్ నెల 15వ తేదీ అనగా 31 మార్చి 624 క్రీ.శ. శనివారం రోజని వ్రాశారు.

ఈ యుద్ధంనకు గల కారణమేమనగా బద్ర్ యుద్ధంలో ఖురైష్‌లకు ఘోరమైన ఓటమి ఎదురయ్యెను. కావున బద్ర్ యుద్ధంనకు కారణమైన వ్యాపార బృంద ధనంలో భాగస్వాములైన ఖురైష్‌ల అగ్ర నేతలు అనగా అబ్దుల్లాహ్ బిన్ అమీ రబీఅ, ఇక్రమ బిన్ అబూజహల్, సఫ్వాన్ బిన్ ఉమయ్యాహ్ వంటి మరి కొందరు నాయకులు అబూసుఫ్యాన్ వద్దకు వచ్చిరి. ఆ ధనం మక్కాకు తీసుకొచ్చి దారున్నద్వహ్‌లో పెట్టబడెను. వారు అబూసుఫ్యాన్‌తో ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మన వ్యక్తులను హతమార్చిరి. కనుక ఈ ధనంతో వారితో యుద్ధం చేయుటకు సన్నాహాలు చేయండి. బహుశా మనం మన హతుల ప్రతీకారం తీర్చుకోగలం. ఇంకా ఇట్లనిరి. ఈ వ్యాపార ధనంతో ఒక సైన్యంను సిద్ధం చేయుటకు మేము సంతోషంగా ఒప్పుకుంటున్నాము. వీరి ప్రతిపాదన ఆమోదించబడెను. ధనంలోని 25 వేల లాభమును ఖురైష్‌లు యుద్ధం కొరకు కేటాయించి ప్రక్కకు పెట్టి మిగతాది అసల్ యజమానులకు ఇచ్చి వేసిరి.

ఈ యుద్ధానికి ఈ పెద్ద కారణమే కాక మరికొన్ని విషయాలను సైతం ఈ యుద్ధ కారణాలుగా పేర్కొణవచ్చును. బద్ర్ యుద్ధం అనంతరం మక్కా వాసులు సిరియా వెళ్లుట కష్టమైపోయెను. ఎందుకనగా మక్కా వ్యాపార మార్గం మదీనా గ్రామాల గుండా వెళుతుండెను. ఖురైష్‌లు తమ గత హింస, దౌర్జన్యాల వలన అక్కడి నుండి ప్రయాణించుట చాలా కష్టతరమయ్యెను. ఘజ్వాలు, సరాయా (యుద్ధాల)లో ఓటమి, బద్ర్‌లో ఖురైష్ నాయకుల హత్య, 70 మంది అన్యారాధాకులను బంధించడం వంటి విషయాలు వారి ఖ్యాతి, సామాజిక స్థితిలో ఆటంకంగా మారెను. తమ పలుకుబడిని కొనసాగించుటకు వారు ప్రతీకారము తీర్చుకోదలచిరి. మరొక రచయిత మరొక్క కారణమును ఇట్లు విశ్లేషించెను. ఖురైష్‌లకు కొన్ని యుద్ధాలలో ఓటమి ఎదురయ్యెను. దీని వలన వారిలో దుఃఖం, బాధతో పాటు ప్రతీకార భావము

అధికంగా రగులుతుండెను. సారాంశమేమనగా ఇంకా అనేక చాలా కారణాల వలన ఖురైష్‌లు యుద్ధ సన్నాహాలు మొదలు పెట్టిరి. చుట్టు ప్రక్కల తెగలను తమ వెంట కలుపుకొనుటకు ఆశలు, ప్రకోపము కలిగించి తమ పక్షంన చేర్చుకొనిరి.

హజ్రత్ అబ్బాస్ (రజి) పంపిన ఒక ఉత్తరం ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అవిశ్వాసుల ఈ సన్నాహాల గురించి సమాచారమందెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏదో దుర్వార్త అందినదని యూదులు, దాంబికులు కూడ ప్రజలలో అపోహ వ్యాపింపజేసిరి. వారీ వార్తను భయంకరంగా బాగా ప్రచారం చేసి ముస్లింలను భయభ్రాంతులకు గురి చేయదానికి ప్రయత్నించిరి, తద్వారా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించసాగిరి. మక్కా అన్యారాధకులు యుద్ధం కొరకు వస్తున్నారని చాలా అల్లరి అగుతుండెను.

హిజ్రీ మూడవ సం॥ రమజాన్ నెల చివరలో లేదా షవ్వాల్ అరంభంలో ఖురైష్ సైన్యం మక్కా నుండి బయలు దేరెను. వారి సంఖ్య మూడు వేలు ఉండెను. వారిలో ఏడు వందల సైనికులు, రెండు వందల అశ్వములు మరియు మూడు వేల ఒంటెలుండెను.

15 మంది స్త్రీలు కూడ వారి వెంట ఉండిరి. వీరిలో అబూసుఫ్యాన్, ఇక్రమ బిన్ అబూజహల్, సఫ్వాన్ బిన్ ఉమయ్య, ఖాలిద్ బిన్ వలీద్, అమర్ బనిల్ ఆస్ భార్యలు కూడ ఉండిరి.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ అబ్బాస్ ఖురైష్ సైన్యం గురించి సమాచారం అందించిరి. ఇలాగే అమర్ బిన్ సాలిమ్ మక్కా అన్యారాధకులు బయలు దేరిన విషయంను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించెను. ఈ సమాచారం తెలిసిన విషయం అబూసుఫ్యాన్‌కు తెలియగా అతడు చాలా అవాక్కయ్యెను. అప్పుడు సఫ్వాన్ బిన్ ఉమయ్య ఇట్లనెను. మన సంఖ్య ఎక్కువ ఉన్నది, యుద్ధ ఆయుధాలు అధికంగా ఉన్నాయి, మనం వారికి ప్రాణ నష్టంతో పాటు ఆర్థిక నష్టం కలిగించే శక్తి కలిగి ఉన్నాము, కాని వారికి ఇంత బలం లేదు.

అబూసుఫ్యాన్ భార్య ఇట్లు అభిప్రాయపడెను. మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తల్లి సమాధిని త్రవ్వి పారేయండి, ప్రతి వ్యక్తి నిష్టపరిహారంగా వారి తల్లి ఒక్కొక్క అవయవం ఇవ్వవచ్చును. ఖురైష్‌లు దీనితో విభేదించి ఇలాగైనచో వారు మన మృతుల సమాధులను త్రవ్వి వేస్తారని అనిరి. ఈ సైన్య మహిళలు ప్రతీకారం తీర్చుకోవాలని సైనికులను ప్రేరేపిస్తుండెను. ఇదే స్థితిలో బృందం ముందుకు బయలు దేరెను. మరో పక్క ముస్లింలు సన్నద్ధమగుతుండిరి.

సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకంలో ఇట్లు వ్రాయనైనది. ఖురైస్ సైన్యం గురించి సమాచారం తీసుకొని రావడానికి ఇద్దరు అనుచరులను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపించిరి. ఈ సందర్భంగా ముస్లిం సంఖ్య మరియు శక్తిని తెలుసుకొనుటకు మదీనాలో ఉన్న ముస్లింల జనాభాను లెక్కించగా మొత్తం 15 వందల ముస్లిం జనాభా తేలినది. అప్పటి పరిస్థితులను బట్టి ఈ సంఖ్యను చాలా పెద్దగా భావించిరి. ఇంత పెద్ద సంఖ్యలో ఉండగా మనం ఎవరితోనైనా భయపడే అవసరం ఉందా అని కొందరు అనుచరులు (రజి) ఆనందోత్సాహంలో అనిరి.

ఉహద్ యుద్ధం కొరకు సన్నాహాల గురించి సలహాలు సేకరించబడెను. అంతలోనే దైవ ప్రవక్త

సల్లల్లాహుఅలైహి వసల్లం ఇట్లనిరి. రాత్రి నేనొక స్వప్నం చూశాను. ఒక ఆవు వధించబడెను, ఝుల్ఫిఖార్ నామము గల తన ఖడ్గం మొన విరిగి పోయెను. (మరి కొన్ని కథనములలో ఖడ్గ పట్టు విరిగి పోయినట్లు లేదా పట్టుకునే చోట పగిలినట్లు గలదు.) నేనింకా ఇట్లు చూశాను. నేనొక గట్టి రక్షణ కవచంలో చెయ్యి పెట్టుతున్నాను. మరో కథనంలో ఒక గట్టి రక్షణ కవచం ధరించినట్లు, నేను ఆకాశంలోని పన్నెండవ బురుజుపై సవారీ చేస్తున్నట్లు చూశానని ఉన్నది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం దీనికి భావార్థము ఇట్లు తెలిపిరి. ఆవు అనగా నా కొందరు అనుచరులు అమరులైతారని నేను భావిస్తున్నాను. నా ఖడ్గంలో పగులు రావడమనగా నా కుటుంబం లేద వంశంలోని ఒకరు అమరుడగును. మొత్తమ్మీద మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంలో సలహాలు కోరుతూ ఇట్లనిరి. మీరు అంగీకరించినచో మదీనాలోనే నివాసముంటూ స్త్రీలను, పిల్లలను మనం కోటలలోకి పంపవచ్చును. మదీనా ఒక కోట వలె నున్నది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెల్లడించిన అభిప్రాయమే గొప్ప ముహాజిర్లు, అన్సార్ అభిప్రాయపడిరి. కాని నవయువకులైన ముస్లింలలోని ఒక వర్గం బద్ర్ యుద్ధంలో పాల్గొన లేకపోయెను. తమ అమరత్వంతో ధర్మ సేవ చేయు అవకాశం పొందాలని మనం మదీనా నుండి బయటికి వెళ్లి యుద్ధం చేయాలని లేనిచో మనం పిరికివారమని శత్రువు భావించవచ్చునని నవయువకులు అభిప్రాయపడిరి.

వారు స.అ.స. నవయువకుల అభిప్రాయమును ఒప్పుకొని, మనం బయట మైదానంలోకి వెళ్లి పోటీ చేద్దామని నిర్ణయం తీసుకొనిరి. జుమా నమాజ్ తర్వాత దైవ మార్గంలో యుద్ధం చేయు ఉద్ధేశంతో ఈ యుద్ధంలో పాల్గొని పుణ్యం దక్కించుకోవాలని ముస్లింలకు బహిరంగ పిలుపునిచ్చిరి.

మిగతా విషయాలు తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

చివరలో హుజూరె అన్వర్ ఇట్లు సూచించారు. పాలస్తీనీయుల కొరకు దుఆల చేస్తూ ఉండండి. కాల్పుల విరమణ ముగిసిన తర్వాత మరల నిస్సంకోచంగా బాంబులు వేయబడును, మరల అమాయకులు అమరులైతారు. ఎంత హింస జరుగునో అల్లాహ్‌కే బాగుగా తెలుసు. వారి భవిష్యత్తు గురించి పెద్ద శక్తుల సంకల్పాలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. కావున వారి కొరకు దుఆలు చేయవలసిన చాలా అవసరం ఉంది. అల్లాహ్ తఆలా కరుణించు గాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*